# పరిశుభ్రతపై జేఎన్‌టీయూలో ప్రత్యేక డ్రైవ్



వర్సిటీ అధికారులతో సమీక్షిస్తున్న రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కేవీఆర్

**కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూలో శుక్రవారం నుంచి పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు రెక్టార్ డా. కె.విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం దీనిపై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కోర్ కమిటీ ప్రతినిధులతో సమీక్షించారు. మొదటి పదిరోజులకు షెడ్యూల్ సిద్ధం చేశారు. దీనిలో భాగంగా క్యాంపస్‌లో పరిశుభ్రతకు పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. పరిసరాలు, తరగతి గదులు, కార్యాలయాలను శుభ్రపరుస్తామన్నారు. రికార్డుల నిర్వహణ గ్రంథాలయ ఉత్సవం, మెగా పేరెంట్, టీచర్ సమావేశం జరుగుతుందన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

ఆంధ్రప్రభ

# జేఎన్‌టీయూహెచ్‌లో ప్రత్యేక పరిశుభ్రత డ్రైవ్



ప్రత్యేక పరిశుభ్రత డ్రైవ్‌లో రెక్టర్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 5 (ఆంధ్రప్రభ) : జేఎన్‌టీయూహెచ్ మరియు దాని కాన్స్టిట్యూయెంట్, అనుబంధ కళాశాలల్లో మార్చి 6 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పరిపాలనా సామర్థ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్రత డ్రైవ్, గ్రంథాలయ ఉత్సవం, సంస్థాగత సౌకర్యాల నిర్వహణ, మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు, విద్యార్థి-ఉపాధ్యాయ సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఫౌండేషనల్ లిటరసీ-న్యూమరసీ మిషన్ వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ డ్రైవ్‌కు సంబంధించిన షెడ్యూల్‌పై జరిగిన సమావేశంలో జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ డా. కె. విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు మరియు కోర్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాల పురోగతిని కమిటీ రోజువారీ సమీక్షల ద్వారా పర్యవేక్షించనుంది.

06/03/2026 | Hyderabad District | Page : 3
Source : https://epaper.prabhanews.com

---

నవభూమి

# జేఎన్‌టీయూహెచ్‌లో నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాన్‌స్టిట్యూయెంట్, అనుబంధ కళాశాలల్లో అమలు
- పరిశుభ్రత, పరిపాలనా సామర్థ్యం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- షెడ్యూల్ ఖరారు చేసిన వర్సిటీ ఉన్నతాధికారులు
- రోజువారీ పర్యవేక్షణ చేపట్టనున్న కోర్ కమిటీ



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, మార్చి 5:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, దాని పరిధిలోని కాన్‌స్టిట్యూయంట్, అనుబంధ కళాశాలల్లో శుక్రవారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించనున్నారు. కళాశాలల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల పర్యవేక్షణతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పది రోజుల పాటు కళాశాలల్లో విభిన్న కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రధానంగా క్యాంపస్‌లలో పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలు (క్లీన్‌నెస్ అండ్ శానిటేషన్ డ్రైవ్), గ్రంథాలయ ఉత్సవం (లైబ్రరీ ఫెస్టివల్), సంస్థాగత మౌలిక సదుపాయాల నిర్వహణపై దృష్టి సారించనున్నారు. వీటితో పాటు మెరుగైన రికార్డుల నిర్వహణ, మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు (పీటీఎం), విద్యార్థులు ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ మిషన్ (పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం) వంటి సామాజిక అవగాహన (సోషల్ ఔట్‌రీచ్) కార్యక్రమాలను సైతం ఈ డ్రైవ్‌లో భాగం చేశారు.

**షెడ్యూల్ ఖరారు.. నిరంతర పర్యవేక్షణ..**

స్పెషల్ డ్రైవ్ అమలు, ప్రణాళిక, షెడ్యూల్ రూపకల్పనపై జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో గురువారం ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సదస్సులో వర్సిటీ రెక్టార్ డాక్టర్ కె.విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కోర్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ స్పెషల్ డ్రైవ్ కార్యాచరణ, పురోగతి, మరింత మెరుగుదల తదితర అంశాలను కోర్ కమిటీ సభ్యులు ప్రతిరోజూ సమీక్షించి పర్యవేక్షిస్తారని అధికారులు వెల్లడించారు.

www.navabhoomi.com
06 Mar 2026 - Page 4

---



# జేఎన్టీయూహెచ్‌లో 'స్పెషల్ డ్రైవ్'

## పారిశుధ్యం, పరిపాలనా సామర్థ్యమే లక్ష్యంగా కార్యాచరణ

## నేటి నుంచి 15వ తేదీ వరకు విస్తృత కార్యక్రమాలు

## షెడ్యూల్ ఖరారు చేసిన రెక్టర్, రిజిస్ట్రార్

**కూకట్‌పల్లి, నేటి తెలంగాణ:** పారిశుధ్యం, సంస్థాగత నిర్వహణ, పరిపాలనా సామర్థ్యం పెంపే లక్ష్యంగా జేఎన్టీయూహెచ్, దాని కాన్స్టిట్యూయెంట్, అనుబంధ కళాశాలల్లో ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. ఈ డ్రైవ్ అమలు, షెడ్యూల్ రూపకల్పన కోసం గురువారం క్యాంపస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, కోర్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని పది రోజుల కార్యాచరణను ఖరారు చేశారు. ప్రణాళికాబద్ధంగా సాగే ఈ కార్యక్రమాల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించి, ఎప్పటికప్పుడు తగిన మెరుగుదలలు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా యూనివర్సిటీ, కళాశాలల ప్రాంగణాల్లో విస్తృతంగా పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేలా గ్రంథాలయ ఉత్సవం, సంస్థాగత సౌకర్యాల నిర్వహణ, మెరుగైన రికార్డుల పర్యవేక్షణ తదితర కీలక అంశాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించనున్నారు. అకడమిక్ వాతావరణాన్ని మరింత పటిష్టం చేసేందుకు మెగా పేరెంట్ టీచర్ సమావేశాలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను పక్కాగా చేపట్టనున్నారు. వీటితో పాటే ప్రాథమిక అక్షరాస్యత (ఫౌండేషనల్ లిటరసీ), న్యూమరసీ మిషన్ లాంటి సామాజిక ఔట్రీచ్ కార్యక్రమాలను కూడా ఈ పది రోజుల డ్రైవ్‌లో సమర్థవంతంగా అమలు చేయనున్నారు.

నేటి తెలంగాణ
తెలుగు దినపత్రిక
6 mar 2026-page 4
epaper.netitelangana.com